కర్నూలు | నంద్యాల
వార్త

26 జూలై , 2023 బుధవారం పేజీలు 4


# నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**- ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా** 2లో

**బనగానపల్లె, జూలై25, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా స్పష్టం చేశారు.మంగళవారం బనగానపల్లె పట్టణం లోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్ నందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్,బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,డీఆర్వో పుల్లయ్య, నంద్యాల,డోన్ ఆర్డీవోలు,జెడ్పీటీసీ సభ్యులు,ఎంపిటిసి సభ్యులు,నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జరుగుతున్న



అభివృద్ధి,సంక్షేమ పథకాల పై నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నాలుగు గంటల పాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ సమస్యల పరిష్కారం పై అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు. హౌసింగ్,పంచాయతీరాజ్,గ్రామ నీటి సరఫరా, జలవనరులు, ఆర్అండ్‌బీ, ఇళ్ల పట్టాలు, రెవెన్యూ,వ్యవసాయ,

## విద్యాసంస్థల బంద్.. విజయవంతం

**: స్వచ్ఛందంగా బంద్ పాటించిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు** 2లో



**కర్నూలు, జూలై 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టి ఎన్ ఎస్ ఎఫ్‌ఏఐఎస్ఎఫ్,ఏఐఎస్ఎ,,ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ కర్నూలు లో బంద్ విజయవంతమైందని టి ఎన్ ఎస్ ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఈ.శ్రీరాములు గౌడ్,ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు జనార్ధన్‌లు తెలిపారు. మంగళవారం నగరం లోని విద్యాసంస్థల బంద్ నిర్వహించి, అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం మరింత అజ్ఞానంలోకి నెట్టబడిందని అన్నారు. అధికారంలోకి రాకముందు విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని అనేక మాయ మాటలు చెప్పి,నేడు విద్యార్థులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఎత్తివేసి, విద్యార్థుల కడుపులు మాడ్చారని అన్నారు.

**పాఠశాల విద్యను మెరుగుపరిచేందుకు ర్రాష ప్రభుత్వం రూ.వేల కోట్ల నిధులను ఖర్చు చేస్తుంది. పాఠశాలల డెవలప్మెంట్‌కు నాడు నేడు... విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మఒడి.. విద్యార్థుల కోసం విద్యా కానుక.. అన్నం పెట్టేందుకు జగనన్న గోరుముద్ద.. ఇన్ని ఉన్న అక్కడ పాఠశాలల్లో అసలు ఉండాల్సిందే లేదు. అదే చదువు.. అవును. రూ.కోట్లతో పాఠశాల మరమ్మతు చేస్తున్నారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజన పథకం పెడుతున్నారు. అకౌంట్లో డబ్బులు జమ చేస్తున్నారు. అన్నింటిని మించి విద్యార్థులకు యూనిఫాంలో పుస్తకాలు చివరకు పాదాలకు బూట్లు కూడా ఇస్తున్నారు. కానీ ఏం లాభం... ఈ నిధులన్నీ వృధా.. ఇక్కడ విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన పథకాలు అన్ని ఫెయిలయ్యాయి.. అనడంలో సందేహం లేదు.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

- జిల్లాలో ఒకే టీచరు ఉన్న పాఠశాలలు 30 పైనే
- టీచర్లే లేని స్కూల్‌లకు రూ.కోట్ల నిధులు
- పథకాలు ఎన్ని ఉన్నా పాఠాలు చెప్పే పంతుల్లు కరువు
- 100 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు
- ఆదొని ప్రాంతంలో ఆబాసుపాలవుతున్న విద్యా పథకాలు
- ప్రత్యేక చర్యలతో పాఠాలు చెప్పకపోతే అంతే సంగతులు






2లో

## కొత్త ముచ్చుమర్రిలో.. నాటుబాంబుల కలకలం..!

**: అల్లరిమధు నీళ్ల ట్యాంకులో బాంబులు లభ్యం**
**: ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగప్రవేశం**
**: బాంబులను స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**పగిడ్యాల, జూలై 25, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రిలో నాటుబాంబులు కలవరం సృష్టించాయి. మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగప్రవేశంచేసి బాంబు లను స్వాదీనం చేసుకున్నారు. అల్లరిమధు అలియాస్ బోయ మదు బైరెడ్డి సిద్దార్థరెడ్డి అను చేరుదు బాతురూముపై ఉన్న నీళ్లట్యాంకును శుభ్రం చేస్తుండగా ఒకమూట లభించింది. తీసిపరిశీలించగా అందులో బాంబులు ఉన్నాయని గమనించి బోయ మధు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జునకు ఫిర్యాదు చేశారు. నీళ్లట్యాంకులోకి ఎలా వచ్చాయి ఎవరు పెట్టారో తెలియదు. నీళ్లవల్ల పిల్లలకు వల్లంతా దురుదవచ్చి జిలపెడుతుందనీ నాభార్య చెప్పండంతో నీళ్లట్యాంకులో ఉన్ననీటిని వదిలి ట్యాంకును శుభ్రం చేసేందుకు వెళ్లానని అందులో మూట దొరికిందని అల్లరి మధు అలియాస్ బోయ మధు పోలీసులకు వివరించారు.అయితే ఏడాదిక్రితం ఇదే ఇంటిలో..

## లక్ష ఎకరాలకు సాగు,తాగునీరందించడమే లక్ష్యం..!

**- వేదావతి ప్రాజెక్టు పనులు త్వరలో పూర్తిచేస్తాం**
**- నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లు ప్రారంభించిన మంత్రి జయరాం** 2లో



**ఆలూరు, జూలై 25,ప్రభాతవార్త** లక్ష ఎకరాలకు సాగు,తాగునీరందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం ఆలూరు మండల కేంద్రంలో రూ.68లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని, రూ.80లక్షలతో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లను మంత్రి జయరాం ప్రారంభించారు. అలాగే ఆలూరు నుండి ఎల్లార్తి డబల్ లైన్ రోడ్డు రూ.2కోట్ల50 లక్షలతో త్వరలో పనులు ప్రారంభం చేస్తామని, రూ.3కోట్ల50లక్షలతో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హత కలిగి ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అవినీతికి తావులేకుండ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామన్నారు. ఆలూరు మండల కేంద్రంలోని సచివాలయం-1పరిధిలో గడప గడప కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు,రైతులకు అవసరమైన పెట్టుబడి సాయంగా రైతుభరోసా,వ్యవసాయ పనుల కోసం వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా ట్రాక్టర్లు,వడ్ల మిషన్,వ్యవసాయ పనిముట్లను అందిస్తుందన్నారు. పంటకు ఏదైనా నష్టం వస్తే ఆ పంట భారాన్ని పంటల భీమా ద్వారా రైతన్నలకు పరిహారం అందచేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు అమ్మఒడి,విద్యాకానుక,వసతి దీవెన ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి విద్యారంగానికి సిఎం జగన్ పెద్దపీత వేశారన్నారు. విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ కార్పొరేట్ స్థాయికి ధీటుగా నాడు-నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారన్నారు. ఆలూరు నియోజకవర్గానికి జీవనాడి అయిన వేదావతి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు,తాగునీరు అందించి ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తామన్నారు. అనంతరం సచివాలయం-1 సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న సేవల గురించి మంత్రి ఆరాతీశారు. గ్రామ సచివాలయాలంటే సేవాలయాలు అని అన్నారు. సచివాలయాల ద్వారా ఇంటి ముంగిటకే పాలన దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా ...

## రూ.40లక్షలతో ఎబియం పాలెంలో పార్కు ఏర్పాటు

**నందికొట్కూరు,జూలై 25,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎబియం పాలెంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కృషి వలన రూ.40 లక్షలతో కూడా నిధులతో మున్సిపల్ పార్కు ఏర్పాటుకు రంగం స్దిదమైంది. దీనికి కూడా చైర్మన్ కోట్ల హార్షవర్ధనరెడ్డి ఆమోదం తెలుపుతు నిధులు విడుదల చేసినట్లుగా మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో బైరెడ్డి శేషశయనారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎబియం పాలెం అభివృద్ది కొరకు 60 సెంట్ల స్థలం కేటాయించారని అప్పటి నుండి ఖాళీగా స్థలంలో ఇప్పుడు శాప్ చైర్మన్ ఎంతో కృషి చేసి ఎబియం పాలెంలో మున్సిపల్ పార్కుకు నిధులు విడుదల చేయించడం పట్ల స్తానిక కౌన్సిలర్ చిన్న రాజు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘాటెక్కిస్తున్న బెల్టు..
## విచ్చలవిడిగా కర్ణాటక మద్యం అమ్మకాలు..!





**పెద్దకడబూరు మండలంలో వివిధ గ్రామాలు కర్ణాటక మద్యం, నాటుసారాతో ఘాటెక్కుతున్నాయి. దీంతో చీకటిపడితే చాలుకర్ణాటక మద్యం, నాటుసారా పాకెట్లు దర్శనమిస్తుంటాయి, కర్ణాటక బార్డర్ నుండి మద్యాన్ని తక్కువ రేట్లకు కొనేగోలు చేసి గ్రామాల్లో మూడొంతులు ఎక్కువ ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. సామాన్యుడు పగలంతా రెక్కల కష్టం చేసి తెచ్చుకున్న డబ్బు మద్యం, సారాకు పెట్టడంతో జేబుకు చిల్లు పడుతుంది. గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకోవాల్సిన మద్యాన్ని బహిరంగ ప్రదేశాల్లో అమ్మకాలు జరుపుతుండడంతో ఆయా గ్రామాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

**పెద్దకడబూరు 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేకడోణ, ముచ్చుగిరి, కల్లుకుంట, చిన్నతుంబళం, బసలదొడ్డి, కంబళదిన్నె, జాలవాడి, హులికనివి, హెచ్. మురవణి, హనుమాపురం తదితర గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నట్లు పలువురు వాపోతున్నారు.గత కొంతకాలంగా గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నా బెల్టు షాపులపై పోలీసులు దాడులు చేయకపోవడంతో ఇష్టానుసారంగా మద్యం, నాటుసారా ఏరులై పారుతుందని ఆయా గ్రామాల మహిళలు వాపోతున్నారు.ఒక్కొక్క గ్రామంలో నాలుగైదు బెల్టు షాపులు ఉన్నాయంటే మద్యం అమ్మకాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. మొహరం వేడుకల స oదర్భంగా మండలానికి బారీ కర్ణాటక మద్యం తరలి వస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబధించినఅధికారులు స్పందించి బెల్టు షాపులపై దాడులు చేసి అక్రమ మద్యాన్ని అరికట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఇటీవల మండలానికి కొత్త పోలీస్ బాస్ రావడంతో బెల్టు షాపులు,నాటుసారా అమ్మకాలపై ఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాలి ్సందే.

## కానాల గ్రామం.. సొగసు చూడతరమా..!

**నంద్యాల, జూలై 25, ప్రభాతవార్త:** నంద్యాల మండలం మేజర్ గ్రామ పంచాయితీ కానాల గ్రామంలో రోడ్ల పరిస్థితి అధా ్వన్నంగా ఉందని మేజర్ గ్రామ పంచాయితీ అయినప్పటికి అభివృద్ధికి అమడ దూరంలో ఉండడం విశేషం. నంద్యాల జిల్లా కేంద్రం అయినప్పటికి కూత వేటు దూరంలోఉన్న ఈగ్రామంలో అరకొర వసతులే తప్పా అభివృద్ధి జాడ లేదన్నారు. దీని వల్ల వర్షాకాలంలో కనీసం వీధుల్లో నడవాలంటే ప్రమాదాలు కొని తెచ్చుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్య స్తంగా ఉందని గ్రామ నాయకులు పట్టించుకొని గ్రామం లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## సంగమేశ్వరం చేరిన కృష్ణాజలాలు

**కొత్తపల్లి,జూలై25,ప్రభాతవార్త ;** ఎగువనుండి శ్రీశైల జలాశయానికి వరద జలాలు చేరడంతో సంగమేశ్వరానికి కృష్ణాజలాలు చేరాయి. మంగళవారం భీమలింగం ప్రదేశంలో సంతరించుకున్న జళకళ సంగమేశ్వరం కృష్ణాజలాలు పెరుగుతుండటంతో కొన్నిరోజులు మాత్రమే సంగమేశ్వరుని దర్శనభాగ్యముంటుందని సంగమేశ్వర ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.



## వరుస దొంగతనాలు.. పోలీసుల పనితనానికి నిదర్శనాలు..!

**- సవాళ్లుగా మారుతున్న చోరీలు..**
**- ఏవి రికవరీలు..!?**



**కోసిగిలో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసుల పనితనానికి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి..ఒకే నెలలోనే వారం రోజుల వ్యవధిలో జరిగిన వరుస దొంగతనాలు చోరకళకు దాసోహం అనిపిస్తోంది..ఒకే నెలలో వారం రోజుల వ్యవధిలో జరిగిన దొంగతనాలు పోలీసుల పనితనానికి నిదర్శనంగా నిలుస్తుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.వరుస దొంగతనాలు జరుగుతున్నా రికవరీలు మాత్రం జరగడం లేదు. కనీసం దొంగతనాలకు పాల్పడుతున్న వారిని సైతం గుర్తించడంలో పోలీసులు ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారోనని, లేక చోరకళలో అందవేసిన వ్యక్తిని పట్టుకోవడంలో వీరి కళ ఏమైనా చెరిగిందానని గ్రామంలోని విద్యావేత్తలు చర్చించుకోవడం పరిపాటిగా మారింది.**

• వివరాలు 2లో



**కోసిగి, జూలై 25, ప్రభాతవార్త** కోసిగిలోని రెండో వార్డునందు నాగప్ప కట్ట వద్ద నివాసం ఉంటున్న జయతీర్థాఆచారీ ఇంట్లో ఈ నెల 14వ తేదిన జరిగిన ఛోరీకి సంబందించి రెండున్నర కేజీల వెండి, రూ.40వేల నగదు అపహరణకు గురికాగా ఇంత వరకు ప్రగతి కనిపించడంలేదు. అలాగే ఈ నెల 15వ తేది మూడో వార్డులోని బసవన్న దేవాలయంకు చెందిన హుండీ చోరీకి గురైయింది.. అంతేకాక ఈ నెల 18వ తేదిన రంగప్పగట్టు సమీపంలోని పెండేకల్లు ఆంజినేయస్వామి దేవాలయంలోని భక్తుల హుండీ చోరీకి గురైౖ అందులోని నగదు అపహరణకు గురైంది.. ముఖ్యంగా ఇటీవల గ్రామీణ బ్యాంకు సమీపంలోని దాస సుజాత ఇంట్లో ఈ నెల 20వ తేదిన చోరీ జరిగి బీరువాలోని పది తులాల వెండి, రూ.10వేల నగదును దోచుకెళ్లీరు.. ఈ చోరీల జరగడం బట్టి చూస్తే దొంగతనం పోలీసులకు సవాళ్లుగా మారినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన వరస దొంగతనాలను పరిశీలిస్తే..ఒకే నెల జులైలోనే దాదాపు నాలుగు దొంగతనాలు జరిగాయి. ఈ నెల 14వ తేదిన జయతీర్థఆచారీ తన చేతికి ఆపరేషన్ చేయించుకునేందుకు తన కుటుంబ సభ్యులతో కలసి బెంగుళూరుకు వెళ్లాడు.. ఇదే అదునుగా భావించిన దుండగులు ఈయన ఇంట్లో చోరబడి దొంగతనం చేసి చల్లాగా తప్పుకున్నారు.. దీనికి సంబందించి ఆయన ఫిర్యాదుతో కేసు కట్టారు. కానీ పురోగతి లేదు. అలాగే మరుసటి రోజు అంటే జూలై 15వ తేదిన కోసిగిలోని మూడో వార్డులో ఉన్న బసవన్న దేవాలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండి చోరీకి గురైంది..ఇలాగే రెండు రోజుల తరువాత అంటే ఈ నెల 18వ తేదిన మౌంట్‌కార్మెల్ పాఠశాల వెనుక వైపు ఉంటున్న పెండేకల్లు ఆంజినేయస్వామి గుడిలోని..



# లక్ష ఎకరాలకు సాగు,తాగునీరందించడమే లక్ష్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. అవినీతి,వివక్షతకు తావివ్వకూడదని పరిపాలన ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో సిఎం జగన్ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు .గ్రామ,వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 500సేవలు అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు నేరుగా గ్రామస్థాయిలోనే మెరుగైన సేవలు సచివాలయాల ద్వారా పొందడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ఉన్న ప్రతిఒక్కరికి అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందలేదని భాదపడే సమస్య ఇకపై ఉండదన్నారు. ప్రతి పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలన్నదే ఈ ప్రభుత్వ ఏకైక లక్ష్యమనా న్నరు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన సచివాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయం-1పరిధిలో దాదాపు రూ.2కోట్ల65 లక్షలు అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పైసా అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మంత్రి జయరాం, సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులును నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,ఎంపిపి కమ్మరచేడు రంగమ్మ,వైస్ ఎంపిపిలు శ్రీరాములు, నాగమణి,ఎంపిపి తనయుడు కమ్మరచేడు వీరేష్,ఎంపిటిసి మోతి ఎల్లమ్మ,ఉపసర్పంచ్ రవి,మండల కన్వీనర్ వీరేష్,కోకన్వీనర్ హనుమయ్య,సచివాలయ కన్వీనర్ ఈరన్న, సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి,ఆర్‌కె లక్ష్మినారాయణ, శ్రీధర్, గోవిందు,మాజీ ఎంపిటిసి కిషోర్,దీపక్,ఎంపిడిఓ అల్లాబకాష్,నాయకులు అరికెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి ) :**
వ్యవసాయ అనుబంధ రంగ సంస్థలు,ఉపాధిహామీ,వైద్య ఆరోగ్యం,విద్య,స్త్రీ శిశు సంక్షేమం తదితర శాఖల పురోగతి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇళ్లపట్టాలు,హౌసింగ్ నిర్మాణాల పై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించిన అంశాలను నోట్ చేసుకుని నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు.గడప గడపకు మన ప్రభుత్వం కింద మాట ఇచ్చిన పనులన్నింటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జగనన్న సురక్షలో మ్యూటేషన్ దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కుటుంబ తగాదాలు,కోర్టు పెండింగ్‌లో ఉన్న కేసులను మినహాయించి మిగిలిన భూసమస్యలన్నింటిని రెవెన్యూ అధికారుల ప్రకారం క్లియర్ చేయాలన్నారు. వైఎస్సార్ జలయజ్ఞం కింద పూర్తయిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పట్టాలు అడుగుతున్నారని 15వేల పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.కొలిమిగుండ్ల మండలంలో 25టీఎంసీల నీటి నిల్వకు మల్టీపర్పస్ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సీజన్‌లో అవుకు,అలగనూరు రిజర్వాయర్లలో పూర్తిస్థాయిలో నీటిని నింపి సాగు,తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.చాలా గ్రామాల్లో పందుల బెడద ఉందని వాటి తరలింపుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ భూసమస్యలన్ని రెవెన్యూ రికార్డుల మేరకు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించిన పనులను గురించి సుదీర్ఘంగా చర్చించి చాలా సమస్యలకు పరిష్కారం తీసుకువచ్చామన్నారు.నియోజకవర్గ పరిధిలో మంజూరైన సచివాలయాలు,ఆర్‌బీకేలు,హెల్త్ క్లినిక్ తదితర వాటిని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆయన సూచించారు.గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు కోరిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,బనగానపల్లె ఎంపిపి మానసవీణ,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,గుండం నాగేశ్వరరెడ్డి,ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్‌రెడ్డి,కాపులపల్లె రామకృష్ణారెడ్డి,జిల్లెల్ల శివరామిరెడ్డి,జిల్లెల్ల శివశంకర్‌రెడ్డి,అల్లె సురేష్ కుమార్‌రెడ్డి,మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,పేరుసోముల బాబు,బిజనవేముల ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**(మొదటి పేజీ తరువాయి ) :**
గతంలో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందజేస్తే, నేడు జగన్మోహన్ రెడ్డి బయట కొని చదువులు చదవాల్సిన దుస్థితి ఏర్పరిచారని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వాటితో పాటు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని అనేక సభల్లో వాగ్దానాలు చేసి, నేడు వాటి ఊసే ఎత్తకపోవడం బాధాకరమని అన్నారు. అంతేకాకుండా టి ఎన్ ఎస్ ఎఫ్ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి రామ ప్రకాష్ కర్నూలు నగర అధ్యక్షులు రాజ కుమార్ కిషోర్ కుమార్ అమన్ కార్యదర్శి హేమంత్‌లు మాట్లాడుతూ నాడు నేడు ద్వారా సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తామని, చివరికి చేతులెత్తేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడంలో జగన్మోహన్ రెడ్డి గారు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. జీవో నెంబర్ 117 ను తీసుకొని వచ్చి, పాఠశాలల విలీన ప్రక్రియను ప్రారంభించారని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి చేస్తామని నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి స్వయంగా సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో బోధన బోధనేతర పోస్టులు అనేకంగా ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. కర్నూల్ నగరంలో స్వచ్ఛందంగా బంద్ ను పాటించిన ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్,మునిస్వామి నాయకులు విజయ్, అశోక్,అనిల్, వీరాంజనేయులు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు, ఏఐఎస్ఎ నగర కార్యదర్శి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ముచ్చుమర్రిలో.. నాటుబాంబుల కలకలం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
గంజాయి మూటలు ఉన్నాయని అప్పట్లో సరిపోని కొందరు వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సోదా చేయడం జరిగింది. వైఎస్ఆర్‌సిపి సోషల్‌మీడియా నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా మధు వ్యవహరిస్తు న్నారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య ఉన్న విభేదాలు ఉన్న నేపథ్యంలో బాంబులు లభ్యం కావడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఇంటి అవరణంలో ఉన్న బాతురూముపై ఉన్న నీళ్ల ట్యాంకులో ప్రత్యర్థి వర్గం బాంబులు ఎందుకు పెడతారు ? పెట్టవలసిన అవసరం ఉందా ! ఒక వేల బాంబులు పెట్టి పట్టించాలంటే ఇంటి అవరణంలో పెట్టి పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చుకదా ! నీళ్లట్యాంకులో బాంబులు ఎలా పెడుతారనీ, వాని వల్ల ప్రత్యర్థులకు ప్రయోజనం వుంటుందనీ పలువురు అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

బోయ మధు ఫిర్యాదు మేరకు పోలీసులు సంచి విప్పిచూడగా అందులో 22 నానటుబాంబులు ఉన్నయాని ఎస్ఐ నాగార్జున తెలిపారు. సమాచారం తెలియడంతో నందికొట్కూరు సిఐ విజయభాస్కర్, సంఘటనా స్థలం పరిశీలించారు. బాంబులను స్వాధీనం చేసుకున్న పోలీసులు బోయ మధును విచారిస్తున్నారు. బాంబు స్క్వాడుకు సమాచారం ఇచ్చామని ఎస్ఐ నాగార్జున తెలిపారు. గ్రామము శాంతి యుతంగా ఉన్న నేపథ్యంలో నాటుబాంబులు లభ్యం కావడంతో గ్రామంలో సంచలనంగా మారింది. ఎక్కడ చూసినా నాటుబాంబులపై చర్చ కొనసాగుతోంది. నీళ్లట్యాంకులో ఎవరు బాంబులు పెట్టారనీ వివిధకోణాల నుండి పోలీసులు విచారిస్తున్నారు. ఎట్టకేలకు నాటుబాంబుల లభ్యంపై నిగ్గుతేల్చవలసిన బాధ్యత పోలీసులపై ఎంతైనావుంది.

# వరుస దొంగతనాలు.. పోలీసుల పనితనానికి నిదర్శనాలు..

**(మొదటి పేజీ తరువాయి ) :**
హుండిలో నగదు చోరికి గురికాగా..రెండు రోజుల తరువాత అనగా ఈ నెల 20వ తేదిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలోని దాస సుజాత అనే మహిళా తన ఆరోగ్యం విషయంలో చూపించుకోవడానికి వేరే ఊరికి వెళ్లగా ఆ ఇంట్లోకి దొంగలు చొరబడి చోరి చేసారు...బాదితురాలి ఫిర్యాదుతో కేసు కట్టారు..కానీ పోలీసులు మరిచిపోయారు.. దీంతో దీనిని సవాలుగా తీసుకుని కర్నూలు నుండి వేలు ముద్ర నిపుణులను రప్పించి వారితో విచారణ చేయించారు..కానీ రికవరి మాత్రం శూన్యం.. అంతేకాక దొంగను పట్టుకోవడంలో పోలీసుల పనితనం బయట పడింది.. ఇలా ఒకే నెలలో వారం రోజుల వ్యవధిలో జరిగిన దొంగతనాలు పోలీసుల పనితనానికి నిదర్శనంగా నిలుస్తుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇన్ని వరుస దొంగతనాలు జరుగుతున్నా రికవరీలు మాత్రం జరగడం లేదు. కనీసం దొంగతనాలకు పాల్పడుతున్న వారిని సైతం గుర్తించడంలో పోలీసులు ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారోనని, లేక చోరకళలో అందవేసిన వ్యక్తిని పట్టుకోవడంలో వీరి కళ ఏమైనా చెరిగిందానని గ్రామంలోని విదా వ్యవేత్తలు చర్చించుకోవడం పరిపాటిగా మారింది. మరీ ఇటీవల కోసిగికి వచ్చిన ఎస్ఐ సతీష్‌కుమార్ దీనిపై ఎలా స్పందిస్తాడోనని, ఇప్పటికైనా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న చోరుడిని గుర్తించి, దొంగతనాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నేషనల్ బ్యాంకు ఏర్పాటు చేయాలి

**దేవనకొండ,జూలై 25,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన దేవనకొండలో నేషనల్ బ్యాంకు ఏర్పాటు చేయాలని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ,టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ కాకర్ల శాంతికుమార్ అన్నారు. మంగళవారం జిల్లాకు చెందిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డిఎం) బ్లాక్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ చైర్మన్‌ను కలిసి మండల ప్రజల అవసరాల రీత్య నేషనల్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ మండలంలో ఒక నేషనల్ బ్యాంకు కూడా లేదని జిల్లాలో రెండో అతిపెద్ద మండలంగా దేవనకొండ మండలం ఉందని అందులో 44గ్రామాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో హంద్రీనీవా ద్వారా 48వేల హెక్టార్లకు నీటి పారుదల ఉన్న ప్రాంతం,రవాణా సౌకర్యం, వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్న,మండల జనాభా పరంగా కూడా అధికంగా ఉన్న మండలం దేవనకొండ మండలమన్నారు. దేవనకొండలో ఒకే ఒక గ్రామీణ బా ్యంకు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం గురించి సిఎం జగన్,జిల్లా కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కావున తమరు దయుంచి మండలంలో నేషనల్ బ్యాంకు ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు.

# నూతన కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌ను కలిసిన బేతం కృష్ణుడు

**కర్నూలు రూరల్,జూలై 25,ప్రభాతవార్త**
నూతనంగా కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నుకోబడిన ఎస్‌వి విజయ మనోహరి,ఎస్‌వి మోహన్‌రెడ్డి దంపతులను వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు మంగళవారం వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నుకోబడిన కెడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎస్‌వి విజయమనోహరి,ఎస్‌వి మోహన్‌రెడ్డిలను శాలువా,పూలమాలతో సత్కరించి ఎల్లమ్మ అమ్మవారి ప్రసాదం,నిమ్మకాయల దండ,పూలమాల అందచేశారు. ఈ కార్యక్రమంలో గార్గేయపురం గ్రామ వైసిపి మండల నాయకుడు గోవర్ధన్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 27న శ్రీ శివలీల విలాస లింగత్వం ప్రవచనం

**కర్నూలు రూరల్,జూలై 25,ప్రభాతవార్త**
కర్నూలు నగరానికి సమీపాన ఉన్న జగన్నాథుని గట్టుపై వెలసిన రూపాల సంగమేశ్వరుని శివాలయంలో ఈ నెల 27వ తేదీన గురువారం ఉదయం 9గంటలకు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నైమి శరణ్య పీఠాధిపతులు బాల బ్రహ్మానంద సరస్వతి వారిచే శ్రీ శివలీల విలాస లింగత్వం గురించి ప్రవచనం ఉంటుందని ఆలయ కార్య నిర్వాహణ అధికారి బి ప్రసన్న లక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ హిందూ ధార్మిక కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరియు నగర వాసులందరు హాజరై భక్తిశ్రద్దలతో పాల్గొనాలని తెలిపారు.

# భూమిపై సాగుదారులకే హక్కు కల్పించాలి..

**- ఏపి ఎంఆర్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య..**

**కోసిగి, జూలై 25, ప్రభాతవార్త**
ఎంతో కాలంగా ఇనామి భూములను సాగుచేస్తున్న వారికే హక్కువారులుగా గుర్తించి పట్టాదార్ పాస్‌పుస్తకాలను ఇవ్వాలని ఎపీ ఎంఆర్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య డిమాండ్ చేసారు.. మంగళవారం కోసిగిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఏపీ ఎంఆర్‌పియస్ నూతన కార్యవర్గానికి దండువీరయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 సంవత్సరాల ముందు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంగా ఉన్న సమయంలో బ్రిటిష్ వారు కులవృత్తులు చేసే వారికే ఇనామ్ భూములు అందజేయడం జరిగిందన్నారు..అనంతరం నీలం సంజీవరెడ్డి వచ్చిన తరువాత ఆ భూములనీన కొల్లగొట్టారన్నారు.. కోట్లాది రూపాయల విలువ చేసే ఇనాం భూములన్నీ అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయన్నారు.. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భూపంపిణీలో భాగంగా మహిళా పేర్లపై భూములను హక్కుదారులుగా చేర్చి ఇవ్వాలన్నారు..ఇందుకు కొత్త చట్టం తీసుకుని వచ్చి తప్పుడు పాస్‌పుస్తకాలు ఇచ్చే తహశీల్దారులకు పది సంవత్సరాల జైలు శిక్ష పడేలా చట్టం తీసుకురావలని డిమాండ్ చేసారు.. అనంతరం కోసిగి మండల ఏపి ఎంఆర్‌పియస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మాణిక్యరాజు, సలహాదారుడిగా సొట్టయ్యలతో పాటు మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

# దేవాలయంపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు తొలగిస్తారా..తొలగించాలా..!

**పత్తికొండ,జూలై 25,ప్రభాతవార్త**
పట్టణంలోని పాత శివాలయం రెడ్డిబావివీధి వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయ గర్భగుడిపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు అధికారులు తొలగిస్తారా..లేక మేమే తొలగించాలా..అని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు రమేష్,సంఘం నాయకులు సాగర్,పవన్‌లు మండిపడ్డారు. మంగళవారం స్థానిక శివాలయం వద్ద ఆంజనేయ స్వామి దేవాలయంపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంపై అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని అధికారులకు చెబితే వారు తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలియజేస్తున్నారన్నారు. అనుమతులు ఇవ్వనప్పుడు అక్రమ కట్టడాలను కూల్చి వేయాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు. అయితే అన్య మతస్తులు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా దేవాలయంపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని అధికారులు తొలగించాలని లేనిపక్షంలో హిందువులు,హిందూ బంధువులు,భక్తులు,ఆర్యవైశ్య సంఘం,భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ కమిటీలకు తెలియజేసి అందరం ఏకమై అక్రమ కట్టడాలను తొలగిస్తామని హెచ్చరించారు. భాస్కర్,సాగర్,వీరరాజు,రామలింగ,కరణం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై25,ప్రభాతవార్త**
శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# బాలచంద్రగౌడ్ కుటుంబానికి సానుభూతి తెలియజేసిన టీడీపీ యువనాయకుడు గౌతమ్

**బేతంచెర్ల, జూలై25,ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన బాలచంద్రగౌడ్ మంగళవారం మృతి చెందడంతో టీడీపీ యువనాయకుడు ధర్మవరం గౌతమ్‌కుమార్ రెడ్డి బాలచంద్రగౌడ్ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.ఆయనతోపాటు టీడీపీ నాయకులు టైలర్ రాముడు,ఆవుల రామకృష్ణ,గూటం శివ,విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**కౌతాళం, జూలై25, ప్రభాతవార్త ;** పెంచిన ఫీజులను తగ్గించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమయ్యింది. ఉదయం ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించిన నాయకులు విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ , టీఎన్ఎస్ విద్యార్థి సంఘాల నాయకులు గురుబసవరాజ్, మండల ఉపాధ్యక్షులు సాయివర్మ, తాలూకా ఉపాధ్యక్షులు ఉపేంద్ర, గణేష , చౌదరిబసవ, కిషోర్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం యదావిధిగా కొనసాగింపు చేసి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. డిగ్రీ విద్యావిధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని, జీఓవనంబర్ 77ను రద్దు చేయాలన్నారు.నాయకులు కిషోర్, జాన్సన్, చిన్నా, మాజీ ఏఐఎస్ఎఫ మండలాధ్యక్షుడు దాసరి వెంకటేష్, టీఎన్ఎస్ నాయకులు రామచంద్ర, శ్రీరామ్, మైబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రేత అరెస్ట్..

**కోసిగి, జూలై 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసిగిలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో అక్రమ మద్యమైన కర్ణాటక మద్యంతో ఉన్న లింగారెడ్డి అనే వ్యక్తి నుండి 75 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు..మంగళవారం బస్టాండ్‌లో తచ్చాడుతున్న లింగారెడ్డిను సోదా చేయగా అతని వద్ద నున్న సంచిలో 90 ఎంఎల్ కర్ణాటక టెట్రా ప్యాకెట్లు ఉండడంతో పాటు జేబులను తనిఖీ చేయగా మట్కా చీటులు లభ్యమైనట్లు తెలిపారు.. అంతేకాక అతని నుండి మట్కాకు సంబందించిన రూ.7250ల నగదును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

# మానవ మృగాలను ఉరితీయాలి

**ఆస్పరి,జూలై 25,ప్రభాతవార్త :**
మణిపూర్‌లో మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి,నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను ఉరితీయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా స్థానిక బస్టాండ్ దగ్గర రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని,మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని,మానవ హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని,మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్,సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య,ఉరుకుందప్ప, రామాంజిని,బోయ ఉరుకుందప్ప, హనుమంతు,చంద్ర,నాగరాజు,ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్,అంజి,కళ్యాణ్, ఆంజనేయ,రామాంజిని,రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీసిన టిఎం రమేష్ మాదిగ

**తుగ్గలి,జూలై 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గట్టి పోలీస్ బందోబస్తు నడుమ సాగింది. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీశారు. బొందిమడుగుల గ్రామ పంచాయతీలో బొందిమడుగుల నుండి లింగనేనిదొడ్డి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను మెగా కంపెనీ వారు చేపట్టడం జరిగిందని అయితే ఈ పనులు గత కొన్నేళ్లుగా అర్థాంతరంగా నిలిచిపోయాయని గతంలో ఈరోడ్డు నిర్మాణ పనులకు చెరువులోని మట్టిని అక్రమంగా తరలించి కాంట్రాక్టర్ భారీ నిధులను కాజేశారన్నారు. చెరువులోని మట్టిని అక్రమంగా తొలగించి రోడ్డును వేయరాదంటూ కాంట్రాక్టర్‌ను వారి టిప్పర్లను అడ్డుకోవడంతో ఆ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడం జరిగిందన్నారు. దీంతో ఈ గ్రామాలకు సక్రమంగా రోడ్డు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కోరారు. అలాగే బొందిమడుగులలో పలుచోట్ల సిసిరోడ్లు లేక మురికినీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుందని దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిసిరోడ్లు,డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యేను ఆయన కోరారు. జగనన్న కాలనీలో పచ్చతోరణం కార్యక్రమాన్ని నిర్వహించి వాటి నిధులను కాజేశారని ధ్వజమెత్తారు. తమ గ్రామం నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసి వేరే ప్రాంతాలకు భారీఎత్తున తరలిస్తూ అక్రమార్కులు భారీగా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఇలా తమ గ్రామంలో ఇసుక,మట్టిని వేరే ప్రాంతాలకు దోచుకెళ్తున్నారు తప్ప తమ గ్రామం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యేకు టిఎం రమేష్ మాదిగ వినతిపత్రం అందచేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**కౌతాళం, జూలై25, ప్రభాతవార్త ;** మండలంలోని కుంటనహాల్ గ్రామశివారులో బియ్యంసూగూరు రోడ్డులోని ఈద్గా వద్ద బుర్ర పవన్, అశోక్ అనే ఇద్దరు వ్యక్తులు ఆటోలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. వారి వద్ద నుంచి 18 బాక్సులు మొత్తం 1728 కర్ణాటక ఒరిజినల్ చాయిస్ డీలక్స విస్కీ టెట్రా ప్యాకెట్లను ఒక ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీర్ల దేవుళ్లను దర్శించుకున్న సబ్‌కలెక్టర్

**ఆదోని రూరల్,జూలై 25,ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో పీర్లచావడిలో కొలువుదీరిన పీర్లదేవుళ్లను సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్,తహశీల్దార్ వెంకటలక్ష్మిలు మంగళవారం దర్శించుకున్నారు. పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహరం వేడుకలు గ్రామస్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎవ్వరు కూడా గొడవలకు వెళ్లకుండ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపారు.

# మానవ సేవే..మాధవ సేవ..

**- మాలమహానాడు ఆలూరు తాలుక నాయకులు హత్తిబెళగల్ లక్ష్మినారాయణ**

**ఆలూరు,జూలై 25,ప్రభాతవార్త :**
మానవ సేవే..మాధవ సేవ..అని మాలమహానాడు ఆలూరు తాలుక నాయకులు హత్తిబెళగల్ లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శేఖన్‌బీ భర్త కి.శే వన్నూరువలి సహకారంతో బళ్లారి డాక్టర ఎల్‌వి ప్రసాద్ దగ్గరకి హత్తిబెళగల్ గ్రామం నుంచి సుమారు 15మందిని ఉచిత కంటి ఆపరేషన్‌కు ప్రత్యేక బస్సులో తీసుకెళ్లడం జరిగింది. ఇందుకు సహకరించిన లక్ష్మినారాయణకు ఆపరేషన్‌కు వెళ్లే వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**- వెల్దుర్తిలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు...**

**వెల్దుర్తి, జులై25, ప్రభాతవార్త :** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుతా ్వలు విఫల మయ్యాయని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు.మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రమైన వెల్దుర్తిలో మంగళవారం ఆయన సిపిఐ అనుబంధ సంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ మానవత్వాన్ని మంట కలిపేలా మణిపూర్‌లో మహిళలను కుకీలు వివస్త్రలను చేసి అత్యాచారం చేయడాన్ని యావత్ భారతదేశం ఖండిస్తున్నారన్నారు.మణిపూర్ అల్లర్లపై బాధ్యతగా ప్రధాని నరేంద్రమోడి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ అనుబంధ సంఘాలైన బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగమద్దయ్య,మండల ఏఐటియుసి నాయకులు మాధవస్వామి,రైతుసంఘం నాయకులు మాధవక్రిష్ణ, డి.రాజు,బాలరాజు,కుళ్లాయ్యప్ప,ఏఐఎస్ఎఫ్ నాయకులు సుమంత్,శాంతి కుమార్,అడవిరాముడు తదితరులతో కలిసి పాతబస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేశారు.

# నేడు చిన్నసరిగెసు

**- అన్నవరం పీరు రాక**

**బనగానపల్లె, జూలై25,ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త మనువళ్లు అయిన హసన్,హుస్సేన్‌ల త్యాగనిరతికి స్మృతికి చిహ్నం నిర్వహించే మొహర్రం వేడుకలకు ప్రఖ్యాతి గాంచిన బనగానపల్లె పట్టణంలో నేడు చిన్నసరిగెసు వేడుకలను నిర్వహించనున్నారు.ప్రతి ఏటా ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ప్రారంభమయ్యే మొహర్రం మొదటి నెలలో మొహర్రం పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.స్వాతంత్ర్యానికి ముందు బనగానపల్లె పట్టణం షియా తెగకు చెందిన నవాబుల ఏలుబడిలో ఉండడంతో బనగానపల్లె ప్రాంతంలో మొహర్రం వేడుకలను షియా మతస్తులు సంతాపదినాలుగా చేసుకుంటారు.సున్నీ తెగకు చెందిన ముస్లింలు మరియు హిందు సోదరులు ఈ మొహర్రం పండుగ వేడుకలను భక్తిశ్రద్దలతో జరుపుకుంటారు.నెలవంక కనిపించినప్పటి నుంచి పది రోజులు జరిగే ఈ వేడుకలు పదవ రోజున సహదత్ కార్యక్రమంతో ముగిస్తాయి.ఈ పది రోజులు బనగానపల్లెలో మొహర్రం సందడి కనిపిస్తుంది.పట్టణంలోని వివిధ ప్రాంతాలల్లో పీర్లచావిడిలల్లో పీర్లను కొలువుదీర్చి దట్టీలు,ఫాతేహాలు సమర్పిస్తారు.మొహర్రం నెల ప్రారంభమైన రోజు నుంచి ఏడవ రోజున చిన్నసరిగెసు,ఎనిమిదవ రోజు మధ్య సరిగెసు,తొమ్మిదవ రోజున పెద్ద సరిగెసు పేరిట ఆయా పీర్లచావిడిలల్లో ఆషుఖానాలల్లో కొలువుదీరిన పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు.అందులో భాగంగా ఏడవ రోజున అవుకు మండలంలోని అన్నవరం గ్రామంలో కొలువుదీరిన సహజాదేకాశీం పీరును ఏడవ రోజున రాత్రి బనగానపల్లెలోని పాతపోలీస్‌స్టేషన్ వద్ద కొలువుదీరిన సహజాదేకాశీం పీర్లచావిడి ముందు ఏర్పాటుచేసిన నిప్పుల గుండంలో దూకి చిన్నసరిగెసు వేడుకలను నిర్వహిస్తారు.ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుపేట,పాతపోలీస్ స్టేషన్ వద్ద నిప్పుల గుండాలను ఏర్పాటుచేయడం ఆ నిప్పుల మీద పీర్లను నడిపించే కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్దఎత్తున హిందు,ముస్లిం సోదరులు వచ్చి భక్తిశ్రద్దలతో తిలకిస్తారు.

# వైసీపీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

**చాగలమర్రి, జూలై25,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మండల అధ్యక్షులు వీరభద్రుడు,జెడ్పీటీసీ లక్ష్మీదేవమ్మ,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు.మంగళవారం చాగలమర్రిలోని 4వ సచివాలయం,శెట్టివీడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సురక్ష కార్య క్రమంలో ఎంపిపి వీరభద్రుడు,జెడ్పీటీసీ లక్ష్మీదేవమ్మలు పాల్గొన్నారు.జగనన్న సురక్ష కార్య క్రమం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ,శెట్టివీడు సర్పంచ్ లక్ష్మీదేవి,జెపి తండా సర్పంచ్ లక్ష్మిబాయి,ఎంపిటిసి సభ్యురాలు ఎద్దుల రాజ్యలక్ష్మి అధ్యక్షతన,తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంపిడివో మహబూబ్ దౌలా,మండల విస్తరణాధికారి సుదర్శన్‌రావు పర్యవేక్షణలో నిర్వహించారు.ఆయా సచివాలయాల పరిధిలో 1686 గృహాలు ఉండగా 1512గృహాలు సర్వే నిర్వహించారు.385 మందికి కులధృవీకరణ పత్రాలు,ఆదాయ పత్రాలు,8 రీ ఎంట్రీ సర్టిఫికెట్లు లబ్దిదారులకు అందజేయడం జరిగిందని వారు తెలిఆరు.కౌలు రైతులకు కౌలు కార్డులను కూడా అందజేశారు.ఏమైనా సమస్యలు ఉంటే తిరిగి తమకు తెలియజేయాలని అనడంతో పలువురు పింఛన్లు,సంక్షేమ పథకాలు అందలేదని అధికారులు,నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఎంపిపి,జెడ్పీటీసీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పింఛన్లు, రైతుభరోసా, అమ్మఒడి,వసతిదీవెన,నవరత్నాలతోపాటు పలు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి,మాజీ శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డిల ఆశీర్వదంతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నయన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల లక్ష్మిరెడ్డి,ఓబులేసు, పుల్లన్న,వార్డు సభ్యులు షరీఫ్,మాబు, ఉసేన్‌సా,డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్,ఏవో రంగనేతాజీ,పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, ఏఈలు జగ్గయ్య,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల,కార్యదర్శి స్వప్న,మనోజ్,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ నిధులతో తాగునీటి బోరు

**చాగలమర్రి, జూలై25,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో రూ.5లక్షలు తాగునీటి బోరు కోసం జెడ్పీటీ నిధులు మంజూరైనట్లు మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,సర్పంచ్ శంకరబాయిలు తెలిపారు.ముత్యాలపాడు మజరా ఎం తండాలో మంచినీటి ఎద్దడి ఏర్పడడంతో మంగళవారం బోరు వేశారు.ఈ బోరును సర్పంచ్ శంకరబాయి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్,వైసీపీ నాయకులు తుండూరు వెంకటరమణ,రహిమాన్,సుదర్శన్‌రెడ్డి,గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొహర్రం వేడుకలు జరుపుకోవాలి

**అవుకు, జూలై25,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని వివిధ గ్రామాల్లో మొహర్రం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని అవుకు ఎస్ఐ నరేంద్ర పేర్కొన్నారు.మొహర్రం వేడుకల్లో పీర్లచావిడిల వద్ద నిర్వాహకులు నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా మొహర్రం వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలియజేశారు.ముస్లింలతోపాటు హిందువులు కలిసిమెలసి జరుపుకునే మొహర్రం వేడుకలు ఎటువంటి ఘర్షణలు లేకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని పీర్లచావిడిలను పరిశీలించినట్లు ఎస్ఐ నరేంద్ర తెలియజేశారు.

## పకడ్బందిగా ఓటరు నమోదు కార్యక్రమం : తహాశీల్దార్



**నంద్యాల, జూలై 25, ప్రభాతవార్త:** నంద్యాల నియోజక వర్గంలో ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందిగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారిని అనురాధ తెలిపారు. మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం లో వివిధ రాజకీయ పార్టీల నాయకులచే సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఈనెల 21వ తేది నుంచి వచ్చేనెల 21వ తేది వరకు ప్రతి మంగళవారం తహాశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. పట్టణంలో 2.34 లక్షల ఓటర్లు, గోస్పాడు మండలంలో 40 వేల ఓటర్లు కలిపి మొత్తం 2.71 లక్షల ఓటర్లు ఉన్నారని తెలిపారు. అయితే ఇందులో చేర్పులు, మార్పులు, సవరణలు చేపట్టి పకడ్బందిగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బిఎల్ఓతో పాటు ఒక్కొక్క రాజకీయ పార్టీ తరుపున ఒక్కొక్క ఏజెంట్‌ను పంపించే పరిశీలన చేసుకవచ్చున్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంటు చంద్రనాయక్, వైసీపీ తరుపున సాయిరామ్‌రెడ్డి, బిజెపి నుండి జనరల్ సెక్రెటరీ జయభారత్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్, సిపిఐ నుంచి సుబ్బరాయుడు, సోమన్నలు పాల్గొన్నారు.

## కూలిన మార్కెట్‌యార్డు భవనం



**నంద్యాల మున్సిపల్, జూలై 25, ప్రభాతవార్త:** పట్టణం లోని మార్కెట్‌యార్డు అవరణలో వున్న మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఒకచోట స్లాబ్ కిందపడడంతో తృటిలో ప్రమాదం తప్పింది. నిరంతరం ఎంతో రద్దీగా ఉండే ఇక్కడ మంగళవారం ఉదయం అకస్మాత్తుగా స్లాబ్ పడిపోవడంతో పలువురు అందోళన చెందారు. ఒక్కసారిగా పేళ పేళ మంటూ శబ్దం రావడంతో అక్కడున్న వ్యాపారులు, మహిళలు పరుగు పక్కకు వెళ్లారు. ఈప్రమాదంలో ఒకరికి స్వల్పగాయాలు అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే టిడిపి నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, మాజీ కౌన్సిలర్ సుధాకర్, బుడగజంగాల జిల్లా ప్రచార కార్యదర్శి తాటికొండ బుగ్గరాముడు తదితరులు వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ సంబంధిత మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్‌లో ఉన్న ఈమున్సిపల్ భవనం శిధిలావస్థకు చేరినా పట్టించుకునే వారు కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.

## అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్



**నందికొట్కూరు, జూలై 25, ప్రభాతవార్త:** ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ కిషోర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వారు ఆరోగ్య కేంద్రంలో మందులను పరిశీలించారు. కాలం తీరిన మందులు ఎందుకు ఉన్నాయని, సచివాలయాల ఎ.ఎన్.ఎం.లకు సరఫరా చేసే మందుల వివరాల రికార్డులను, చిన్న పిల్లలకు ఇచ్చే మందులను పరిశీలించి ఫార్మాసిస్టు డా.అబ్దుల్లా పనితీరుపై వారు మండిపడ్డారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్.శైని ప్రియాంక్ ఫార్మాసిస్టుపై చైర్మన్, కమీషనర్‌లకు ఫిర్యాదు చేశారు. ఆరోగ్య కేంద్రంలో అతను పని సరిగా చేయడంలేదని, రికార్డులు చూపించడని, అందరి పట్ల దురుసుగా వ్యవహరిస్తాడని, కాలం తీరిన మందులను సైతం ఎక్కడ పడితే అక్కడ వేస్తాడని ప్రశ్నించి నాపై అధికారిని అని కూడ చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అతను హోమియోపతి వైద్యులు కావున ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు ఇంగ్లీషు మందులు వద్దు హోమియో మందులు వాడాలని చెప్పి తన క్లినిక్‌కు రమ్మని సలహాలు ఇస్తున్నాడని దీనిపై జిల్లా వైద్యాధికారికి కూడా ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు. దీనిపై ఫార్మాసిస్టు డా.అబ్దుల్లా మాట్లాడుతు నేను నా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నాని, ఇంకా అదనపు పనులు కూడా చేస్తున్నానని నాపై అన్యాయంగా ఆరోపణలు చేస్తున్నారని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఎస్సై ఎన్.వి.రమణ పాల్గొన్నారు.

# సచివాలయాలు మూత..ప్రభుత్వ సేవలకు వాత..

### :- బదిలీ అయిన సిబ్బంది.. గ్రామ ప్రజలకు ఇబ్బంది..

**కోసిగి, జూలై 25, ప్రభాతవార్త :** ప్రభుత్వ సేవలు సత్వరమే ప్రజలకు అందాలనే నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాలు కోసిగిలో మూత పడుతున్నాయి.. సచివాలయాలను ఏర్పాటు చేసి అందులో అన్నిశాఖలకు సంబందించిన సిబ్బందిని నియమించడం జరిగింది.. అయితే రెండు సంవత్సరాల పాటు ఈ సచివాలయాల సిబ్బందికి ప్రొబిషన్ పూర్తి కావడంతో బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. దీంతో కోసిగిలాంటి మారుమూల ప్రాంతంలో ఉంటున్న సచివాలయాల సిబ్బంది అందరూ ఒక్కసారిగా బదిలీలు అయ్యారు.. వీరి స్థానంలో ఎవరు రాకపోవడంతో సచివాలయాల్లో సిబ్బంది లేక మూత పడుతున్నాయి.. గ్రామస్థులు ఏవైన ప్రభుత్వ పనులు చేయించుకునేందుకు సచివాలయాలకు వస్తుండడంతో ఈ సచివాలయాలు మూత పడడం చూసి విస్తుపోతున్నారు.. సచివాలయాల్లో సిబ్బంది లేక పోవడంతో పనుల నిమిత్తం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు..కోసిగి మండలంలో 19 సచివాలయాలు ఉన్నాయి.. ఇందులో వివిధ శాఖలకు సంబందించిన సిబ్బంది విధులు నిర్వర్తిస్తుండగా వారిలో కొందరు బదిలీ అయ్యారు.. ఇక మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న 5 సచివాలయాల్లో ఉంటున్న సిబ్బంది కొందరు బదిలీ కాగా మరి కొందరు ప్రసూతి సెలవుపై, మరి కొందరు దుమ్మా కొడుతుండడంతో సిబ్బంది లేక సచివాలయాలు వెలవెల బోతున్నాయి..తెరిచినా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.. ముఖ్యంగా కోసిగిలోని 2వ సచివాలయం, 5వ సచివాలయం గత నాలుగు రోజులుగా మూత పడిందని చెప్పవచ్చు.. ప్రజలకు సత్వరమే ప్రభుత్వ సేవలను అందించే ఈ సచివాలయాలు మూత పడుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది..దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సచివాలయాలలో సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు సక్రమంగా అందేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు..




## ట్రిపుల్ ఐటీడిఎం విజయం పరంపర

### జాతీయ విద్యా విధానం 2020న విజయాలు ఐఐఐటిడిఎం డైరెక్టర్ సోమయాజులు

**కర్నూలు విద్య, జూలై 25, ప్రభాతవార్త :** స్థానిక ట్రిపుల్ ఐటీడిఎం నందు మీడియా సమావేశం నిర్వహించారు, డైరెక్టర్ సోమయాజులు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 ప్రధాన విజయాల గురించి వివరిస్తూ దేశాన్ని విజ్ఞాన శక్తిగా మార్చడమే జాతీయ విద్యా విధానం-2020న ముఖ్య లక్షమని ట్రిపుల్ ఐటీడిఎం డైరెక్టర్ సోమయాజులు తెలిపారు. మంగళవారం ట్రిపుల్ ఐటీడిఎం కర్నూల్‌లో రిజిస్ట్రార్ గురుమూర్తి, డైరెక్టర్ సోమయాజులు ఛాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో అమలు చేస్తున్న పద్ధతులు, సాధించిన విజయాలను వివరించారు. విద్యా విధనాలు ప్రధానంగా ఐదు అంశాలను బేస్ చేసుకుని బోధనా చేస్తున్నట్లు తెలిపారు. అభ్యాసకుల కేంద్రీకరణ విద్య, డిజిటల్



అభ్యాసము పరివర్తనాత్మక సాంకేతిక పరిజ్ఞానం పరిశ్రమ ఇన్నిట్యూట్ సహకారము విద్య పరిశోధన మరియు అంతర్జాతీయీకరణ, భారతీయ విజ్ఞాన వ్యవస్థ అంశాలను బేస్ చేసుకుని బోధన సాగిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలనీకనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చేస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచుతూ, తమ ఇన్నిట్యూట్లో ప్రధానంగా డ్రోన్ల తయారీ, నిర్వహణ, వినియోగముపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కర్నూలు ఐఐటి డిఎం, నార్వే అగధర్ విశ్వవిద్యాలయం మధ్య ఒప్పందం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ఆటోమేషన్లో రెండు సంవత్సరాలు మాస్టర్ డిగ్రీ ఉమ్మడి పరిశోధన, విద్యార్థులకు రెండు సంవత్సరాల అంతర్జాతీయ విద్యతో కూడిన మాస్టర్స్ డిగ్రీ అందించడం ధ్యేయంగా విశ్వవిద్యాలయంతో ఒప్పందం దీర్ఘకాలిక వాణిజ్యేతర ప్రతిపాదికన జ్ఞానాన్ని వ్యాప్తి చేస్తూ పరిశోధన అభివృద్ధి, విద్యా శిక్షణ , సాంకేతిక పరిజ్ఞానాన్ని వివిధ రంగాల్లో పరస్పర ఆసక్తులను గుర్తించి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో ఉన్నత విద్యాసంస్థలు పాత్ర యొక్క ప్రాముఖ్యతను పెంపొందించడం వంటివి కీలకం. ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ మ్యానుఫ్యాక్చరింగ్ రోబోటిక్స్ ఆటోమేషన్ రంగంలో పై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ ఆటోమేషన్ 23-24 విద్యా సంవత్సరానికి అందిస్తున్నట్లు వారు వివరించారు. పై అంశాలను కేంద్రీకరణ చేస్తూ జాతీయస్థాయిలో విద్యావ్యవస్థలో సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సోమయాజులు రిజిస్ట్రార్ గురుమూర్తి మరియు ఫ్యాకల్టీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ,అభివృద్ధి పనుల్లో బనగానపల్లె నంబర్‌వన్ స్థానం

### - సమీక్ష సమావేశంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, జూలై25, ప్రభాతవార్త:** వివిధ సంక్షేమ పథకాల అమలులో,అభివృద్ధి పనుల్లో బనగానపల్లె నియోజకవర్గంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉందని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పనులను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించాలని చేసిన ఆదేశాల మేరకు మంగళవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,డిప్యూటీ సీఎం,మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా,జెడ్పీటీసీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌లు హాజరయ్యారు.సమీక్ష అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో,అభివృద్ధి పనుల్లో బనగానపల్లె జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని ఆయన అన్నారు.నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు ఏవిధంగా అమలవుతున్నాయో సమీక్షించి ఆయా శాఖల అధికారులతో సమీక్షించి నివేదిక తయారు చేయడం జరిగిందన్నారు.కాగా ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల అధికారులకు తనకు అన్ని విధాలా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు.అన్ని శాఖల అధికారుల టీమ్ వర్క్ సమన్వయంతో చేపడుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జిల్లాలోనే ముందున్నామని ఆయన అన్నారు.గడప గడప కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంజాద్ బాషా,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజల సంక్షేమమే వైసిపి లక్ష్యం



**తుగ్గలి, జూలై 25, ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొనా న్నరు. మంగళవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ సచివాలయ పరిధిలో బొందిమడుగుల గ్రామంలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి నాయకులు మునిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి సుంకన్నలు మండల నాయకులతో కలిసి ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎమె ్మల్యే గ్రామంలో కొలువుదీరిన పీర్లస్వాములకు ముజావర్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు వెళ్లి బుక్‌లెట్‌ను అందచేస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు కదలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిట్టా నాగేష్,పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి, రాంపల్లి నాగభూషనం రెడ్డి,మనసరాల గోపాల్‌రెడ్డి,రామకొండ సుధాకర్‌రెడ్డి, రామలింగయ్య పల్లి రంగనాథ్‌రెడ్డి, మార్కెల్ల సుధాకర్‌రెడ్డి,లింగన్న, రాంపల్లి సర్పంచ్ మునీంద్ర, బొందిమడుగుల మధుతో పాటు ఆయా గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ అనుబంధ కమిటీలు పనిచేయాలి



**కర్నూలు న్యూసిటీ, జూలై 25, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా తెలుగు దేశం పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం మంగళవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి హాజరైన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు టిడిపి ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి క్యాడర్‌కు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న వైసీపీ దృష్ట పాలనను అంతమొందించేందుకు, జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారికి వివరించి ప్రజల మద్దతు కూడగట్టుకొని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ఇప్పటి నుంచే కష్టపడి పనిచేయాలని సూచించారు. టిడిపి పార్టీతో సుమారు 15 అనుబంధ విభాగాలు పార్లమెంటు స్థాయిలో ఇప్పటికే పూర్తిచేసుకోవడం జరిగిందని నియోజకవర్గస్థాయిలో కొన్ని అనుబంధ విభాగాలు పూర్తి అయ్యాయని మరికొన్ని నియోజకవర్గాల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో తెలుగు యువత ఎస్ అబ్బాస్, పి దివాకర్‌రెడ్డి, తెలుగు మహిళ ఎస్ ముంతాజ్, సుకన్య, తెలుగు రైతు అదిశేషిరెడ్డి, ఎస్సీ సెల్ డి జేమ్స్, బిసి సెల్ సత్రం రామకృష్ణుడు, నరసింహులు, మైనార్టీ సెల్ అప్సర్ బాష, లీగల్‌సెల్ కెఇ జగదీష్‌కుమార్, ఎల్ వి టిఎన్ఎస్ఎఫ్ రామాంజనేయులు, బి ప్రవీణ్, వాణిజ్యం ఆర్ బాబురావు, దివ్యాంగుల కమిటీ మద్దిలేటి, ఐటిడిపి గట్టు తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల వలన వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - పత్తికొండ సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు



**పత్తికొండ, జూలై 25, ప్రభాతవార్త :** దోమల వలన వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సబ్ జైలు నందు సబ్‌జైలు సూపరింటెండెంట్ చంద్రమోహన్ ఆద్వర్యంలో డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా రిమాండ్‌లో ఉన్న వ్యక్తులకు దోమ కాటు వలన వచ్చే వ్యాధుల గురించి,జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగీ,చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వస్తాయన్నారు. ఈ వ్యాధులు నీటి నిల్వ ఉన్నచోట డ్రములు,తొట్టెలు,బిందెలు,ఇంటి పరసరాల్లో టైర్లు, రోళ్లు,టెంకాయ చిప్పలు,కొబ్బరిబోండాలు,ప్లాస్టిక్ వస్తువుల నందు దోమలు వృద్ది చెందుతాయని కావున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు కుట్టకుండ దోమతెరలు వాడాలని,సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు రవికుమార్,ఆరోగ్య కార్యకర్త వెన్నెల,ఎంఎల్‌హెచ్‌పి సమీమ్ బీ, ఆశా కార్యకర్త,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లతో మహిళాభివృద్ధి

### స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం

### 100 యూనిట్లను వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం జగన్

**కర్నూలు, జూలై 25, ప్రభాతవార్త :** సోలార్ డీహైడ్రేషన్ యూనిట్ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో చేయూతను అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వివిధ జిల్లాలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, స్వయం సహాయక సంఘాల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వర్చువల్ విధానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సోలార్ డీహైడ్రేషన్ ఏర్పాటు, నిర్వహణ పై వివరిస్తూ స్వయం సహాయక సంఘాల మహిళలు వారి ఇంటి వద్దకే ఉంటూ ఉపాధి పొందే అవకాశం రాష్ట్ర




ప్రభుత్వం కల్పించిందని, ఈ సదవకాశాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, విజయవంతంగా ఉల్లి సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లు ఏర్పాటుకు గాను లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని అందులో 35వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని చాలా మంది మహిళలు ఈ సోలార్ డీహైడ్రేషన్ యూనిట్ల ఏర్పాటుకు ముం దుకు రావడంతో 100 యూనిట్ల వరకు ఈ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. ఈ యూనిట్ల ద్వారా ప్రతి ఒక్క మహిళ కూడా 15వేల నుంచి 18వేల వరకు నగదు ఆర్జించడం జరుగుతుందన్నారు. ఈ యూనిట్లను ఇంకా పెద్ద ఎత్తున విస్తరించేందుకు కూడా చర్యలు తీసుకోవడంతో పాటు ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో ఆదొని లో కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదరు అంశంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ పరిశ్రమలశాఖ కమీషనర్ గా మీకు ఉన్న అనుభవాన్ని సమర్థవంతంగా జిల్లా అభివృద్ధి కోసం వినియోగిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ప్రశంసించారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో చైతన్యమైన మహిళలు ఎందరో ఉన్నారని వారు ఇతర రాష్ట్రాలకు వెళ్లి పొదుపు సంఘాల నిర్వహణ తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తడకనపల్లె గ్రామంలో పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులు అందరూ బెల్లం, చెక్కర పాలకొవ్వ తయారీ ఎంతో ఘనత సాధించారని, అలాంటి వారికి ఉల్లి, టమోట ద్వారా సోలార్ డీహైడ్రేషన్ ఏర్పాటు చేసి వారికి అధికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. సోలార్ డీహైడ్రేషన్ యూనిట్ల ద్వారా లబ్ది పొందిన కల్లూరు మండలం, తడకనపల్లె లబ్ధిదారురాలు జుబేదాబీ రాష్ట్ర ముఖ్యమంత్రితో వారి అభిప్రాయాన్ని పంచుకున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోలార్ డీహైడ్రేషన్ పైలాన్ ను వర్చువల్ విధానం ద్వారా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు షహేరబీ, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కల్లూరు ఎంపిపి శారద, ఏపిఎంఐపి పిడి ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, డిఆర్డిఏ ఇన్చార్జి పిడి, మెప్మా పిడి నాగశివలీల, ఎల్డిఎం రామచంద్రారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి పథకాలు అందించాలి

### -మేయర్ బి వై రామయ్య



**కర్నూలు మున్సిపల్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ బి వై రామయ్య అదేశించారు. బుధవారం నుంచి 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం కానుండడంతో మంగళవారం మేయర్ తన క్యాంపు కార్యాలయంలో 19వ వార్డుకు సంబంధించిన మున్సిపల్, విద్యుత్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ 19వ వార్డు, 47వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరంగా 19వ వార్డుకు చాల ప్రాధాన్యత ఇచ్చామని రోడ్లు, డ్రైనేజి కాల్వలు, పార్కులు, స్టేడియం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే 6 సచివాలయ పరిధుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ప్రజలు ఏవరైనా సమస్యలు చెబితే గంటల వ్యవధిలో పరిష్కరించాలని అందుకు తగ్గ సహకారం తాను అందిస్తానని వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ గోపాల్‌రెడ్డి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈలు జనార్ధన్, రాచయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్ రాజు, విద్యుత్‌శాఖ ఏఈ శ్రావణ్, నాయకులు కనికే శివరాం స్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, కె అనిల్ కుమార్, డేవిడ్, నాగరాజు, రమణ, నాగేశ్వర్‌రావు, వేదవతి, చంద్రిక, చిన్న, శ్రీను, రాజేష్, మేస్త్రీ నరసింహులు, శ్రీనివాసరెడ్డి, అయా సచివాలయ అడ్మిన్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**నంద్యాల క్రైం, జూలై 25, ప్రభాతవార్త:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపతల అవర్తనం ఏర్పడినందుకు రాయలసీమలోని పలు జిల్లాల్లో వానలే వానలు. రాబో యే 48 గంటల్లో కోస్తా, రాయలసీమ, ఆంధ్రల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి జిల్లా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో జిన జిన వానలు కురుస్తూనే ఉన్నాయి. ముందస్తు చర్యగా ప్రమాద స్థలాలు అయిన కుందూ, మద్దిలేరువాగు శివారు ప్రాం తాలైన ప్రజలకు అధికారులు సూచనలు ఇచ్చారు.

## జగనన్న సురక్ష పేదలకు రక్ష..



**ఆస్పరి, జూలై 25, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పేదప్రజలకు రక్షలాంటిందని ఎంపిడిఓ రాణెమ్మ,డిప్యూటీ తహాశీల్దార్ గాయత్రిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామ సచివాలయంలో సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ ఒక్కరు లబ్ది అందకుండ మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రతి ఇంట్లో ఏ సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. సామాన్య పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి జగనన్న సురక్ష ఓ వరంలాంటిదన్నారు. రాష్ట్రంలో శాచ్య రేషన్ పద్దతిలో అర్హులైన ప్రతిఒక్కరికి మంచి చేసిన జగనన్న ప్రభుత్వంగా మిగిలిపోతుందన్నారు. ప్రతి పథకం అందరికి అందాలన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష ప్రవేశపెట్టి ఇంటింటిని జల్లెడ వేసి లబ్ది చేకూరుస్తున్నారన్నారు. అనంతరం అర్హులైన వారికి సర్టిఫికేట్లను మంజూరు చేశారు. పంచాయతీ సెక్రటరీ వీరేష్,విఆర్ఓ మహదేవి,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,గ్రామపెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐకు ఘన సన్మానం



**ఆదోనిలీగల్, జూలై25, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ నగేష్‌కాకుబాల్‌ను మంగళశారం ఆదోని జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలో గత కొద్ది నెలలుగా ఎంతోమంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, సంతానలేమి సమస్య ఉన్న వారికి గుండె, కిడ్నీ సంబంధిత రోగులకు వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ నగేష్ కాకుబాల్ సేవలు అద్భుతమని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్అహ్మద్ పేర్కొన్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. నరేష్‌కాకుబాల్ చేపడుతున్న ఉచిత వైద్యశిబిరాలు ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని చెప్పారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆదోనిలో సేవా కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని, నరేష్‌కాకుబాల్‌ను ఆదర్శంగా తీసుకొని పట్టణంలోని వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఇతర ఎన్ఆర్ఐలు ఇలాంటి వైద్యశిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ నగేష్‌కాకుబాల్ మాట్లాడుతూ గతంలో మంచి కార్యక్రమాలు చేస్తూ పది మంది మిత్రులు తయారయ్యేవారని, ఇప్పుడు శత్రువులు తయారవుతున్నారని, ఇలాంటి తరుణంలో పది మంది మిత్రులు వచ్చి సన్మానం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇలాంటి వారు తోడుంటే మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. సన్మాన కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి నాయకులు సయ్యద్ వసీంసాహెబ్, కుబేరస్వామి, అస్లాం, సత్యనారాయణగుప్తా, గౌస్, సంతెకూడ్లూరు నాగరాజు, జావిద్, శివకుమార్ పాల్గొన్నారు.

## యువత ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి




**బేతంచెర్ల, జూలై25, ప్రభాతవార్త:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను యువత సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల నందు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మిని జాబ్‌మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ మేళాలో వైఎస్సార్ ఇన్ఫోటెక్, డక్సిన్ టెక్నాలజీస్, బజాబ్ లిమిటెడ్ కంపెనీలు నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు 130 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇందులో వైఎస్సార్ ఇన్ఫోటెక్ వారు 10 మందిని, బజాబ్ లిమిటెడ్ వారు 11 మందిని, డక్సిన్ టెక్నాలజీస్ వారు 20 మందిని మొత్తంగా 41మందికి ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరింత నైపుణ్యా భివృద్ధిని పెంచుకుని రాబోవు కాలంలో పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణా భివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు రాజశేఖర్, ఎం.పి.రాజేష్‌లు పాల్గొన్నారు.